

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 60 | గురువారం 11, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్ట్‌కు కేంద్ర కేబినెట్

# ఆమోదం



అమరావతి, జూన్ 10 : అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలను మరింత బలోపేతం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆయా విభాగాల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రోత్సాహకంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు.

రాజధాని నగరానికి అవసరమైన పరిపాలనా మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఒకే చోట అనేక కేంద్ర కార్యాలయాలు ఉండటంతో పని తీరులో వేగం, సౌలభ్యం పెరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సుస్థిరమైన, ఆధునిక ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు ఇది మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. ఏపీలో ప్రపంచ స్థాయి ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుంచి అందుతున్న మద్దతుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.



2లో

# మోదీ సరికొత్త చరిత్ర

## రాష్ట్రపతి అభినందనలు

- వరుసగా అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోదీ రికార్డు
- ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్న మోదీ
- మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న రాష్ట్రపతి

## ‘వీబీ జీ రామ్ జీ’ పథకం కింద

# ఏపీకి భారీ నిధులు



2లో

అమరావతి, జూన్ 10 : ‘వీబీ జీ రామ్ జీ’ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,707.21 కోట్ల తాత్కాలిక కేటాయింపుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. దేశంలోనే మూడో అత్యధిక నిధులను ఏపీ పొందిందని తెలిపారు. ఇది పారదర్శక పాలన, సమర్థవంతమైన అమలు పట్ల తమ నిబద్ధతకు ఓ బలమైన నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఈ మద్దతు గ్రామీణ పరివర్తనను వేగవంతం చేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందని, జీవనోపాధిని



## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఒక ఉద్యోగిని

# తొలగించలేదు

అమరావతి, జూన్ 10 : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదం అత్యంత బాధాకరమని ఎంఎస్ఎంఈ, ఎన్నారై శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాజధాని అమరావతిలో మంత్రి

మిగతా 2వ పేజీలో..

## అమరావతిపై కేంద్ర కేబినెట్

# వరాల జల్లు



ఢిల్లీ, జూన్ 10 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై కేంద్ర కేబినెట్ వరాల జల్లు కురిపించింది. నేడు ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి మండలి.. సుమారు రూ. 2,500 కీలకమైన రెండు పెద్ద ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటిలో ఒకటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయ కాంప్లెక్స్ నిర్మాణం కాగా.. మరొకటి కేంద్ర ఉద్యోగుల గృహ సముదాయ నిర్మాణం. అమరావతిలో 5.35 ఎకరాల్లో రూ. 1,299 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ ఆఫీస్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది. స్మార్ట్ సిటీ రూపకల్పనలో భాగంగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించే ఈ కాంప్లెక్స్ ద్వారా రాష్ట్రంలో కేంద్ర నిధులు, కార్యాలయాల సమన్వయం మరింత సులభతరం కానుందని అధికారులు తెలిపారు. అదే విధంగా.. మరో 17 ఎకరాల్లో రూ. 1,235 కోట్ల వ్యయంతో కేంద్ర ఉద్యోగుల

2లో

## కుట్రలు తప్ప జగన్‌కు

# అభివృద్ధి పట్టదు

- అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారన్న కొల్లు రవీంద్ర
- రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వెల్లడి
- ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శ



చిత్తూరు, జూన్ 10 : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలోని

2లో



## పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి

# రక్షణ కవచం

హైదరాబాద్, జూన్ 10 : పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు.

మిగతా 2లో...

## ఏపీలో తక్కువ జనాభా అయినా

# నిధుల్లో టాప్ 3లో ఏపీ

- తక్కువ జనాభా ఉన్నప్పటికీ కేంద్ర నిధుల వాటాలో ఏపీ దేశంలోనే మూడో స్థానంలో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి రూ. 7,700 కోట్లు అందాయన్న కేంద్ర మంత్రి
- అమరావతిలో కేంద్ర ప్రభుత్వ భవనాల నిర్మాణం మూడేళ్లలో పూర్తవుతుందని వెల్లడి



అమరావతి, జూన్ 10 : తక్కువ జనాభా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న రాష్ట్రాల్లో

2లో

# భీమవరం ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం -- ఎమ్మెల్యే శ్రీరాం (తాతయ్య)



జగ్గయ్యపేట: జూన్ 10 జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, భీమవరం గ్రామ ఎస్సీ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల భీమవరం గ్రామ పర్యటన సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మండల నిధుల నుండి రూ.3 లక్షల వ్యయంతో సుమారు 250 కుటుంబాలకు ఉపయోగపడే విధంగా రెండు బోర్లు, మోటార్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అధికారులతో సమన్వయం చేసి పనులను వేగవంతంగా పూర్తి చేయించి, కాలనీలోని ప్రతి కుటుంబానికి సమృద్ధిగా త్రాగునీరు అందేలా ఏర్పాట్లు చేశారు. ఈరోజు భీమవరం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నూతనంగా ఏర్పాటు చేసిన బోర్లను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కాలనీవాసులతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఎస్సీ కాలనీ ప్రజలు, ఎమ్మెల్యే చొరవతో ఏర్పాటు చేసిన ఈ బోర్ల వల్ల ఇప్పుడు మంచినీటి కొరత పూర్తిగా తొలగిపోయిందని హర్షం వ్యక్తం చేశారు. కాలనీలోని వందలాది కుటుంబాలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళు _న్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సేవలను గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రశంసించారు. భీమవరం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ రెండు బోర్లు స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఘన స్వాగతం



జగ్గయ్యపేట: జూన్ 10 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి కుమారుడు రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులతో కలిసి పెనుగంచిప్రోలు గ్రామంలోని గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జగ్గయ్యపేట శాసనసభ్యులు ఒ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులను తమ గృహానికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని మన్నించి వారి నివాసానికి విచ్చేసిన స్పీకర్ కుటుంబ సభ్యులకు శ్రీరాం తాతయ్య సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విందును స్వీకరించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరస్పరం ఆత్మీయంగా ముచ్చటించుకుని వివిధ అంశాలపై చర్చించారు.

# ల్యాండ్ పూలింగ్ వివరాలను సీఆర్డీఏకు అందించండి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావు పేట, జూన్ 10 :అమరావతి మండలం లో ల్యాండ్ పూలింగ్ (భూసమీకరణ)కు అంగీక రించిన రైతుల వివరాలతో పాటు, దేవాదాయ, రెవెన్యూ శాఖల భూముల రికార్డులను త్వరితగతిన క్రోడీకరించి సీఆర్డీఏకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని 'ఎస్.ఆర్. శంకరన్ వి.సి. హాల్'లో ల్యాండ్ పూలింగ్, భూముల వివరాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో మరియు త్వరితగతిన పరిహారం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇందుకోసం వివిధ శాఖల మధ్య సమాచార మార్పిడి సులభంగా, వేగంగా జరగాలని సూచించారు. అమరావతి మండల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి వివరాలను అందజేయాలని కోరారు. ఈ పరిధిలో ఉన్న దేవాదాయ భూములు, రిజిస్టర్ అయిన మరియు కాని భూములు, జరీబ్ భూములు, చెరువులు, కాలవ పోరంబోకు తదితర భూములను క్షేత్రస్థాయిలో సర్వే చేసి, స్పష్టమైన నివేదికను సిద్ధం చేయాలన్నారు.

# 'వీబీ జీ రామ్ జీ' పథకం కింద ఏపీకి భారీ నిధులు

మెరుగుపరుస్తుందని చెప్పారు. ఏపీ, దేశాభివృద్ధి కోసం కఠోర శ్రమతో ఊపిరి పోస్తున్న రైతులు, మహిళలు, యువత, శ్రామికులకు ఇది మరింత మెరుగైన అవకాశాలను కల్పిస్తుందని పవన్ అన్నారు. దూరదృష్టితో కూడిన నాయకత్వం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రధాన మంత్రికి పవన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌పై నిరంతర మద్దతు, నమ్మకాన్ని ఉంచినందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలు, వర్గాలకు అభివృద్ధి వనరులు చేరేలా చూడటంలో పారదర్శకమైన, నిష్పాక్షికమైన విధానాన్ని అనుసరిస్తున్న భారత ప్రభుత్వానికి మరోసారి ధన్యవాదాలు అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అమరావతిపై కేంద్ర కేబినెట్ వరాల జల్లు

కోసం గృహ సముదాయం నిర్మించేందుకూ ఆమోదముద్ర వేసింది. ఈ గృహాల ద్వారా ఉద్యోగులు సౌకర్యవంతమైన నివాసం పొందడం సహా నూతన కొలువులకు మరింత స్ఫూర్తినిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఒక ఉద్యోగిని తొలగించలేదు

కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్ఎంఎస్ 1లో జరిగిన రెండో పేలుడు వల్ల 8 మంది కార్మికులు మృతి చెందారని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ఆరుగురికి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన అలర్ట్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర మంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ ఘటనా స్థలానికి వెళ్ళి పర్యవేక్షించారని గుర్తు చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించి.. వారిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ధైర్యం నింపారన్నారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు ఉమ్మడి కమిటీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేశాయని చెప్పారు. మృతి చెందిన పర్మనెంట్ ఉద్యోగుల కుటుంబాలకు మొత్తం రూ.2 కోట్ల వరకు ఆర్థిక ప్యాకేజీ అందుతుందని వివరించారు. బాధిత కుటుంబంలో ఒకరికి పర్మనెంట్ ఉద్యోగంతో పాటు పిల్లల ఉచిత చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు కూడా రూ.కోటి వరకు నష్టపరిహారం అందజేస్తామని మంత్రి కొండపల్లి చెప్పారు. బాధిత కుటుంబాలు ప్లాంట్ క్వార్టర్స్‌లోనే శాశ్వతంగా నివసించేలా వసతి కల్పిస్తామన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'శవ రాజకీయం' చేయడం దారుణమన్నారు. స్టీల్ ప్లాంట్‌లో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించలేదని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ చెబుతున్న అబద్ధాలను నమ్మొద్దంటూ ప్రజలకు మంత్రి కొండపల్లి సూచించారు.

కేంద్రం ఇచ్చిన రూ.11,440 కోట్ల నిధులపై లెక్కలన్నీ పక్కాగా ఉన్నాయని.. ఒక్క రూపాయి కూడా మళ్లించలేదని కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. రా మెటీరియల్‌కు రూ.4 వేల కోట్లు, ప్లాంట్ అప్‌గ్రేడేషన్‌కే రూ.5 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. వైఎస్ జగన్ హయాంలో 30 శాతానికి పడిపోయిన ప్లాంట్ ఉత్పత్తి.. నేడు 95 శాతానికి పెంచామని గుర్తు చేశారు. ఈ కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో నేడు 6 లక్షల టన్నుల మార్క్‌ను దాటి విశాఖ ఉక్కు సంస్థ ఉత్పత్తి చేస్తుందని చెప్పారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంలో 12 మంది చనిపోతే కేవలం ముగ్గురికే రూ. కోటి ఇచ్చారని విమర్శించారు. నాడు బాధితులకు ఇచ్చింది కంపెనీ సొమ్మే కానీ, వైసీపీ ప్రభుత్వం సొంతంగా ఇచ్చింది కాదని పేర్కొన్నారు. ఎల్జీ పాలిమర్స్ బాధితులకు కట్టిస్తామన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏమైందో చెప్పాలని వైఎస్ జగన్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూటిగా ప్రశ్నించారు. నాడు విమానాశ్రయంలో మీటింగులు పెట్టిన వైఎస్ జగన్.. నేడు ప్రజల వద్దకు మంత్రులు వెళ్తుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు.

గత ఐదేళ్లలో 'పోస్కో' కంపెనీతో రహస్య ఒప్పందాలు చేసుకుని.. విశాఖ స్టీల్ ప్లాంట్ భూములపై కన్నేసింది నిజం కాదా? అని మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మంత్రి కొండపల్లి సూటిగా ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు చొరవతోనే కేంద్రం రూ. 500 కోట్లు ఇచ్చి.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుందని గుర్తు చేశారు. బాధిత కుటుంబాల ఓదార్పులోనూ ఓట్ల రాజకీయం చేయడం 'గొడ్డలి పార్టీ' నైజానికి నిదర్శనమంటూ వైసీపీ నేతల తీరును మంత్రి కొండపల్లి ఎండగట్టారు.

# పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి రక్షణ కవచం

ఈరోజు(బుధవారం) రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు. పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ అని అన్నారు.

పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదు..

గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని.. సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలను మరింత బలోపేతం చేయాలన్నారు. పీసా అమలులోని సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద్' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు. సాంకేతికతతో గ్రామీణ పాలనను మరింత సమర్థవంతం చేస్తున్నామని తెలిపారు. పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదని.. గ్రామస్థాయిలో ఫలితాలు కనిపించాలన్నారు. ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని తెలిపారు. పీసా చట్టం అమలుకు గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పించాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఏపీలో తక్కువ జనాభా అయినా నిధుల్లో టాప్ 3లో ఏపీ

ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, రాష్ట్రానికి లభిస్తున్న ప్రత్యేక ప్రయోజనాల వల్లే ఈ స్థాయిలో నిధులు మంజూరవుతున్నాయని వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకు రూ.7,700 కోట్లు అందాయని పెమ్మసాని వెల్లడించారు. అలాగే, రాష్ట్ర రాజధాని అమరావతిలో కీలక భవనాల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ రాబోయే మూడేళ్లలో పూర్తి చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా, నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించనుందని ఆయన పేర్కొన్నారు. అమరావతి క్యాపిటల్ నిర్మాణం, సెంట్రల్ సెక్రటేరియట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ అభివృద్ధిని వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోదీ సరికొత్త చరిత్ర.. రాష్ట్రపతి అభినందనలు

ఢిల్లీ, జూన్ 10 : భారత రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా అత్యధిక కాలం పాలించిన అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ ఈ ఘనత సాధించారు. 2014 మే 26న తొలిసారి బాధ్యతలు చేపట్టిన మోదీ, నేటితో (బుధవారం) ప్రధానిగా వరుసగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. గతంలో నెహ్రూ ఎన్నికైన ప్రధానిగా వరుసగా 4,398 రోజులు (1952 మే 13 నుండి 1964 మే 27 వరకు) పనిచేయగా.. ఇప్పుడు మోదీ ఆ రికార్డును దాటేశారు. ఈ జాబితాలో ఇందిరాగాంధీ (4,077 రోజులు) మూడో స్థానంలో ఉన్నారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ చారిత్రాత్మక మైలురాయి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ సుదీర్ఘ పాలనే నిదర్శనమని రాష్ట్రపతి కొనియాడారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోందని, అట్టడుగు స్థాయి ప్రజలకు సైతం సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా ఆదివాసీల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం–జన్మన్', 'ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' వంటి పథకాలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని మోదీ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని, ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారత ప్రజాస్వామ్యంపై నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుట్రలు తప్ప జగన్‌కు అభివృద్ధి పట్టదు

ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ విచ్చలవిడిగా వ్యవహరిస్తూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కొల్లు రవీంద్ర తెలిపారు. "గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అత్యద్భుతంగా అభివృద్ధి చేశాం. కుట్రలు, కుతంత్రాలు చేయడం తప్ప జగన్‌కు రాష్ట్ర అభివృద్ధి అస్సలు పట్టదు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారు" అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలందరికీ వివరించబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

# కలకడ మండలంలో రీ-సర్వే ప్రక్రియపై రైతుల్లో తీవ్ర ఆందోళన



కలకడ(ప్రజా సీమ):అన్నమయ్య జిల్లా కలకడ మండలంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం గ్రామాలకు చెందిన వీఆర్‌ఏలు ముందస్తుగా భూ యజమానులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అనేక చోట్ల ఈ విధానం సక్రమంగా అమలు కావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.భూ యజమానుల సమక్షంలో సర్వే నిర్వహిస్తే రైతులకు రైతులకు మధ్య వివాదాలు, అపోహలు, మనస్పర్థలు తలెత్తే అవకాశం ఉండదని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఒకే సర్వే నంబరులో నమోదైన విస్తీర్ణం కంటే ఎక్కువ భూమి ఒకరి ఆధీనంలో ఉన్న సందర్భాల్లో సంబంధిత రైతులిద్దరి సమక్షంలో కొలతలు చేపడితే సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని అభిప్రాయపడు తున్నారు. అయితే వీఆర్వో, సర్వేయర్‌ల మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల భూ సమస్యలు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా రీ-సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో కంప్యూటర్ ఆపరేటర్లు ఒక సర్వే నంబర్‌కు బదులుగా మరో సర్వే నంబర్ నమోదు చేసే అవకాశాలు కూడా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ లోపాలను గుర్తించి సరిదిద్దే బాధ్యత మండల తహసీల్దార్‌పై ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడం వల్ల రీ-సర్వేలో తప్పిదాలు చోటుచేసుకుంటున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల ఒకరి భూమి మరొకరి పేరుపై ఆన్‌లైన్ కావడం, ఎల్పీ నంబర్లు మారిపోవడం, ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటున్నారు.భూ యాజమాన్య హక్కులను ఆన్‌లైన్‌లో తొలగించడం సులభంగా జరుగుతున్నప్పటికీ, వాటిని తిరిగి సరిచేసుకోవడం మాత్రం రైతులకు ఎంతో కష్టసాధ్యంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు సంబంధించిన రికార్డులను సరిచేసుకోవడానికి రైతులు మండల ఎమ్మార్వో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి, రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, భూ రికార్డుల్లో జరుగుతున్న తప్పిదాలు మరియు అవకతవకలను అరికట్టాలని కలకడ మండల ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రైతుల హక్కులకు భంగం కలగకుండా ప్రతి భూ యజమాని సమక్షంలోనే సర్వే నిర్వహించి, అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మహామారెమ్మ జాతర

## - అమ్మవారిని దర్శించుకున్న వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్
## - ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు





మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని ఎస్.బి.ఐ కాలనీ నందు వెలసిన శ్రీ మహామారెమ్మ జాతర మంగళ,బుధవారాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ సభ్యుల ఆత్మీయ ఆహ్వానం మేరకు ఆలయంలో జరిగిన వేడుకలకు మదనపల్లె నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణా రెడ్డి,కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి,మాధవ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికి ఆలయ సాంప్రదాయాల మేరకు సత్కరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని ఆకాంక్షించారు.ఆలయ పునఃనిర్మాణం తర్వాత జరిగిన తొలి జాతర ఆలయ కమిటీ ఎంతో ఘనంగా నిర్వహించిందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్‌ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,వైకాపా చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు శీలం రమేష్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎన్.నవాజ్,బాలాజీ నాయక్ తదితరులతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మాచర్ల రామ్మోహన్ రావుపై దాడి దుర్మార్గపు చర్య

## - దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి
## - చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుల డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : చేనేతల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చేనేత నాయకుడు మాచర్ల రామ్మోహన్ రావుపై దాడి చేయడం హేయమైన చర్య అని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆరోపించారు.బుధవారం పట్టణంలోని ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేనేత ఐక్య కార్యచరణ నాయకులు మోడెం నాగరాజు,కోన రమణ,గణప వెంకటరమణ,రామిశెట్టి ఆంజనేయులు,చెంగల శ్రీనివాసులు,తుమ్మగింజల ఆంజనేయులు,నర్రావుల మణిశంకర,చౌడం రామాంజనేయులు,ఉప్పు వెంకటేశ్వర్లు,తుమ్మగింజల వెంకటేష్,తుమ్మగింజల శ్రీనివాసులు,ఆకుతోట నాగరాజ,శంఖారపు రామాంజులు,దోర్న రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మోహనరావు ఓ జర్మనీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో చీరాలలో30 ఏళ్ల కిందట సుమారు ఎకరాకుపైగా భూమిని కొనుగోలు చేసి చేనేత కార్మికుల కొరకు నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు.అయితే ప్రస్తుతం ఆ స్థలానికి అమాంతం విలువ పెరగడంతో కబ్జాదారుల కన్ను పడిందన్నారు.దీంతో ఆయన కోర్టును ఆశ్రయించగా అక్కడ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ఆదేశించిందన్నారు.దీంతో రామ్మోహన్ రావు అక్కడ నివసిస్తున్న చేనేత కార్మికులకు ఇది కోర్టు పరిధిలో ఉందని సంయమనం పాటించాలని సూచించారన్నారు.అయితే కొంతమంది కబ్జాదారులు ఎలాగైనా రామ్మోహన్ రావును అడ్డు తొలగించాలనే ఉద్దేశ్యంతో విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు.అయితే దాడి చేసిన వారిని ఇంతవరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.పోలీస్ అధికారులు స్పందించి దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సంఘాల ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా చేనేత నాయకులు,కార్మికులపై దాడులను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అట్టహాసంగా పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## - అభిమానులు,ప్రజలకు పెద్దఎత్తున అన్నదానం
## - అభిమాన నటుడికి శుభాకాంక్షలు తెలిపిన సంఘం సభ్యులు





మదనపల్లె (ప్రజా సీమ): పట్టణంలోని నీరుగుట్టువారిపల్లె టమోటా మార్కెట్ యార్డ్ ఎదుట అన్నా క్యాంటీన్ వద్ద నందమూరి అభిమాన సంఘం నాయకులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,ముదిమడుగు రామ్మూర్తి,బొమ్మిశెట్టి పురుషోత్తంల సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా అభిమానులు,స్థానిక నాయకులు,ప్రజల సమక్షంలో పెద్ద కేక్‌ను కట్ చేసి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అక్కడకు విచ్చేసిన అభిమానులకు,ప్రజలకు కేక్‌ను పంచిపెట్టి సుమారు వెయ్యిమందికి .పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ తమ అభిమాన కథా నాయకుడు,హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ ?పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని పేద ప్రజలకు,మార్కెట్ యార్డ్‌కు వచ్చిన రైతులకు,కార్మి కులకు అభిమాన సంఘం నాయకులు స్వయంగా వడ్డించి అన్నదానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆహారాన్ని స్వీకరించారు.బాలకృష్ణపైన తమ అభిమానాన్ని చాటుకుంటూ పేదల ఆకలి తీర్చడానికి స్వయంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి,పేదలకు పంపిణి చేయడం ఎంతో సొంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.తమ అభిమాన నాయకుడికి కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులు నిండుగా మెండుగా ఉండాలని,మరెన్నో జన్మదినాలను ఆయన ఇలాగే జరుపుకొని చలన చిత్ర రంగంలో రారాజుగా రానించడంతోపాటు ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించేలా భగవంతుడు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.బాలకృష్ణ అభిమాన సంఘం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం పట్ల స్థానికులు,ప్రజలు అభినందనలు తెలిపారు.చలనచిత్ర రంగంలో రారాజుగా అభిమానులు, ప్రేక్షకుల ఆదరణను చూరగొని విజయ పరంపరను కొనసాగిస్తున్న నందమూరి నటవారసుడు బాలకృష్ణ తెలుగు ప్రజల హృదయాలను కొల్లగొట్టి చెరగని ముద్రను వేసుకున్నారని కితాబు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు యర్రబల్లి వెంకట రమణారెడ్డి,ముదిమడుగు రామ్మూర్తి,డాన్స్ రెడ్డెన్న,బొమ్మిశెట్టి పురుషోత్తం,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ప్రభాకర్,హోటల్ శంకర,కాశీ శ్రీరామ్,తమ్మిశెట్టి రామకృష్ణ,పసుపులేటి శ్రీనివాసులు,జీవి నాయుడు,ఆనంద నాయుడు,దేవరింటి శ్రీనివా సులు,ఇడ్లీ రాజు,మంజు,పల్లపు రమేష్ తోపాటు పెద్దసంఖ్యలో అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రవిరాజుకు పీహెచ్‌డీ పట్టా

## - అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రవిరాజు ఎల్లాప్రగడకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కళింగ యూనివర్సిటీ,రాయ్‌పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా లభించినట్లు మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.“సెక్యూర్ అండ్ షేరబుల్ డేటా ఎంక్రిప్షన్ యూసింగ్ సీపీహెరటెస్ట్ అట్రిబ్యూట్ – బేస్డ్ ఎంక్రిప్షన్ అండ్ ఐడెంటిటీ – బేస్డ్ ఎంక్రిప్షన్” (వినియోగదారుల లక్షణాలు మరియు గుర్తింపుల ఆధారంగా డేటాను సురక్షితంగా భద్రపరచి,అవసరమైన వారికి మాత్రమే పంచుకునే గుప్తీకరణ విధానం) అనే అంశంపై డాక్టర్ రాహుల్ చావ్డా పర్యవేక్షణలో నిర్వహించిన పరిశోధనకుగాను ఈ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.డిజిటల్ సమాచార భద్రత,డేటా గోప్యత మరియు అధీకృత వినియోగదారులకు మాత్రమే సమాచారాన్ని సురక్షితంగా పంచుకునే ఆధునిక గుప్తీకరణ సాంకేతికతల అభివృద్ధికి ఈ పరిశోధన ఉపయోగపడుతుందని తెలిపారు.భవిష్యత్తులో సైబర్ భద్రత,క్లౌడ్ కంప్యూటింగ్ మరియు సురక్షిత డేటా భాగస్వామ్య వ్యవస్థల అభివృద్ధిలో ఈ పరిశోధన ఫలితాలు కీలక పాత్ర పోషించే అవకాశముందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పీహెచ్‌డీ పట్టా పొందిన రవి రాజు ఎల్లాప్రగడను మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# సిటీఎం రోడ్డును సీఎం చేత ప్రారంభించేందుకు ఏర్పాట్లు

## - అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా





మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణానికి తలమానికమైన సిటిఎం రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరలో చేపట్టి పూర్తిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం ఆర్.అండ్.బి ఈఈ అరవింద దేవి,ఏపీ ట్రాన్స్ కో డిఈ గంగాధర్,మున్సిపల్ కమిషనర్ ప్రమీలతో కలిసి 3.50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న నిర్మాణ పనులను పరిశీలించారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు పాటిస్తూ డ్రైనేజీ తారురోడ్డు నిర్మాణ పనులు త్వరలో చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఈ రోడ్డును ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బాలుస్వామి,నవీన్ చౌదరి,ఎస్.ఆర్ షంషీర్,రఘుపతి నాయుడు,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డి శేఖర్,కత్తి లక్ష్మన్న,మల్లికార్జున నాయుడు,ఇక్బాల్,సీతక ప్రతాప్,టపాసులు బాబా,నందకుమార్,జెసిబి వేణు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించాలి

- పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు నిపుణుల సలహాలు ముఖ్యం
- ఆరోగ్యవంతమైన ఆహారం అందించడానికి ఆయుష్ చిల్డ్రన్ హాస్పిటల్ వారి
- టమ్మీ టాట్స్ మిలెట్ కుకీస్ సెరే లవ్ మిల్క్ మిక్స్ ఉత్పత్తుల ఆవిష్కరణలో ఎంఈవో శ్రీనివాసులు







గాలివీడు (ప్రజా సీమ):కొన్ని లక్షణాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నిపుణులు ద్వారా గుర్తించవచ్చు నని తద్వారా సమస్యను ముందే పరిష్కరించుకోవచ్చని గాలి వీడు ఎం ఈ ఓ 2 శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నీ స్థానిక ఆయుష్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆవరణలో జరిగిన పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించాలి..పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు..పిల్లలకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించడానికి పిల్లల తల్లితండ్రుల తో జరిగిన అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయుష్ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ మహేష్ నాయక్ డాక్టర్ వినూత లు పిల్లల్లో పెరుగుతున్న పోషకాహార లోపాన్ని గుర్తించడంలో దానికి సంబంధించిన ఉత్పత్తులు ఆవిష్కరించడం స్టాల్ ను ఏర్పాటు చేయడం వారి కృషి పట్టుదల అమోఘం అన్నారు.డాక్టర్ మహేష్ నాయక్ డాక్టర్ వినూత లు మాట్లాడుతూఈ రోజుల్లో చాలామందిని ఆందోళన పిల్లలో పోషకాహార వంటి సమస్యలు వేధిస్తున్నాయి. వీరిలో పిల్లలూ ఉంటున్నారు. అయితే ఈ సమస్యలకు పోషకాహార లోపం కూడా కారణముకూడా.. ప్రొటీన్లు మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుంటాయి. మనం తీసుకునే ఆహారంలో ఇవి లోపించినప్పుడు ఆందోళన, పిల్లలో పాలు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి పిల్లలకిచ్చే ఆహారంలో ప్రొటీన్లు తగినంతగా ఉండేలా జాగ్రత్తపడాలి.కొంతమంది పిల్లలు చాలా హుషారుగా ఉంటారు. ఎంతసేపైనా అలుపు లేకుండా ఆడుకుంటారు. కానీ ఆహారం దగ్గరకు వచ్చేసరికి తక్కువగా తింటుంటారు. అయితే చురుగ్గా ఉన్నారని తల్లిదండ్రులు కూడా పెద్దగా పట్టించుకోరు. కానీ, ఇలాంటి వారిలో అరుగుదల సమస్యలు ఉండే అవకాశం ఉంది. దీనికి కారణం వారి శరీరం పోషకాలను గ్రహించలేకపోవడమే. కొంతమంది పిల్లలు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల తరచూ ఫ్లూ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తుండాలి. అంతేకాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను సమపాళ్లలో తీసుకోవాలి.సాధ్యమైనంత వరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలని, తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.ఈ రోజుల్లో పిల్లలు కూడా ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి పోషకాహార లోపం కూడా ఓ కారణము. తీసుకునే ఆహారంలో సరిపడ పోషకాలు లభించనప్పుడు ఏదో ఒకటి తినాలనిపిస్తుంటుంది. తద్వారా ఎక్కువ మొత్తంలో ఆహారం తీసుకుంటారు.దీనివల్ల పిల్లలో పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.. కాబట్టి, పిల్లలకు అందించే ఆహారంలో స్థూల, సూక్ష్మ పోషకాలన్నీ లభించేలా జాగ్రత్తపడాలని అన్నారు.ఎదిగే పిల్లలకు ఇది ఎంతో అవసరం కూడా. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం ఆయుష్ చిల్డ్రన్ హాస్పిటల్ వారి టమ్మీ టాట్స్(ంబఎఎం ుశీం) మిలెట్ కుకీస్ సెరే లవ్ మిల్క్ మిక్స్ ఉత్పత్తుల ప్రముఖులు రిబ్బన్ కట్ చేసి స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలో నీ పలువురు ఉపాధ్యాయలు... ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు ... పలు మెడికల్ స్టార్ ఫార్మసిస్టులు..గ్రామ పెద్దలు.... పిల్లల తల్లితండ్రులు ఆయుష్ హాస్పిటల్ సిబ్బంది తదితురులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు టిడిపికి చాలా ముఖ్యం

-ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- రాజంపేటలో ఘనంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమం
-ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు,నియోజకవర్గ అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు









రాజంపేట(ప్రజా సీమ):ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హుడైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా కార్యకర్తల కృషి చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు రాజంపేట పట్టణంలోని స్థానిక ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఖి×=రి నియోజకవర్గస్థాయి కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ.పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించ కల్పించాలని జగన్ మోహన్ రాజు కోరారు. బిఎల్వోలు చేస్తున్న ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క ఓటరు మ్యాపింగ్ చేయించుకోవాలని తెలియజేశారు,అలా చేయించుకొని పక్షంలో ఓటు తొలగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాలని పార్టీ శ్రేణులకు చమర్తి దిశా నిర్దేశం చేశారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు జరిగే సర్వే కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలియజేశారు.కొత్త ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పులు,తొలగింపుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జగన్ మోహన్ రాజు సూచించారు.అనంతరం దొంగ ఓటర్లకు ఎటువంటి అవకాశం లేకుండా చూసుకోవాలని పార్టీ శ్రేణులకు తెలియజేశారు.కొత్త ఓటర్లను చేర్చాలన్న,దొంగ ఓటర్లను మరియు డబల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలన్న,బిఎల్వో లకు సమాచారం ఇవ్వాలని, పార్టీ బిఎల్ఏ లకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్స్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, డాక్టర్ వీరభద్రుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ కర్ణాటకం చెంగల్ రాయుడు,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,మాజీ రాష్ట్ర డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య,మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు,వివిధ మండలాల సొసైటీ చైర్మన్లు ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పసుపులేటి ప్రవీణ్ కుమార్,దశరథ రామనాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి,పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, అన్ని మండలాల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,రాజశేఖర్ యాదవ్,రవికుమార్ నాయుడు,భాను గోపాల్ రాజు,రమేష్ నాయుడు,గజ్జల నరసింహారెడ్డి,యూనిట్ ఇన్చార్జిలు,క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియాతో పాటు కుటుంబానికి రెండు ఉద్యోగాలు ఇవ్వాలి

- రైల్వే కోడూరు వైసీపీ నాయకులు



రైల్వే కోడూరు (ప్రజా సీమ ) : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో జరిగిన ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు మద్దతుగా, గాయపడ్డ కుటుంబాలకు అండగా రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు, పట్టణంలోని స్థానిక టోల్గేట్ సమీపాన ప్రజల కుటుంబాల కు మద్దతుగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి వైసీపీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించడంతోపాటు మృతుల కుటుంబానికి ఇద్దరికీ చొప్పున ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయొద్దని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపారని వారు పేర్కొన్నారు పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పార్లమెంటు సభ్యులు విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటువరం ఒప్పుకోమని తెలియజేశారని గుర్తు చేశారు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైసిపి గవర్నమెంట్ ప్రైవేట్ పరం చేయకపోతే తానే ఆపానని అంటున్నారని వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే స్టీల్ ప్లాంట్ ను విడతల వారీగా యూనిట్లను, ఉద్యోగాలస్థులను మెల్లగా తీసేస్తూ వస్తుందని ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్లో టెక్నీషియన్లు కొరతతో అగ్ని ప్రమాదం జరిగి అమాయకులైన ఉద్యోగస్తులు ప్రాణాలు కోల్పోయారని వారి ప్రాణాలను తిరిగి ఎవరు తీసుకొస్తారని మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ వైసిపి పోరాటం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మందల నాగేంద్ర, సింగమాల సతీష్ రెడ్డి ( రామచంద్రా రెడ్డి), రత్తయ్య, లక్కిరెడ్డి రాజారెడ్డి, ఇనమాల మహేష్, సుబ్బరాయుడు, సిద్దయ్య, డివి రమణ, ఎంపిటిసి ఆంజనేయులు గుండుపాటి రమేష్ తదితర వైసీపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మదనపల్లి నియోజకవర్గంలో (ఎస్.ఐ.ఆర్) విస్తృత సమావేశాలు

- హాజరైన ఎమ్మెల్యే జహా,పరిశీలకులు నెట్టెం వెంకటేష్





మదనపల్లె (ప్రజా సీమ) : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన (ఎస్.ఐ.ఆర్) జనగణనపై సందేహాలను నివృత్తి చేస్తూ నేడు తెలుగుదేశం పరిశీలకులు నెట్టెం వెంకటేష్ తో కలిసి రాజపేట పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన మదనపల్లి మండల సమావేశం,బెంగళూరు బస్టాండ్ ఎమ్మెల్యే కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ (చింటూ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని,నేడు నియోజకవర్గ మండలాలలో మదనపల్లి మండలం,పట్టణాలకు సంబంధించి విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,పరిశీలిస్తున్న నిర్మించిన సమావేశంలో కార్యకర్తలకు ఏమైనా సమస్యలు ఉంటే వ్యక్తిగతంగా తన వద్దకు తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెట్టెం వెంకటేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రప్ప నాయుడు,రాటకొండ భారతి,నందకుమార్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి విజయమ్మ,ఉపాధ్యక్షులు రాధమ్మ,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి,గాంధీ,కరీముల్లా,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నీలకంఠ,వోడెం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),యర్రబల్లి వెంకటరమణారెడ్డి,డాన్స్ రెడ్డి శేఖర్,బాబు నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ రాజ్ కుమార్,కొవ్వల హరినాథ్,శ్రీరాములు,బోనాసి జాన్ బాబు,జాఫరున్ని షా,శ్రీరామ నాగమణి,బైగారి భారతి నాయుడు,రామ్మూర్తి నాయుడు,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిటీఎం రోడ్డును సీఎం చేత ప్రారంభించేందుకు ఏర్పాట్లు

## - అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణానికి తలమానికమైన సిటిఎం రోడ్డు,డ్రైనేజీ ఖపెనగలూరు ఎస్సైని మర్యాదపూర్వకంగా భేటీ పెనగలూరు (ప్రజా సీమ): పెనగలూరు మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని నారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ సభ్యులు పంచాయతీ అధ్యక్షులు, మరియు సీనియర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.నిర్మాణ పనులను త్వరలో చేపట్టి పూర్తిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం ఆర్.అండ్.బి ఈఈ అరవింద దేవి,ఏపీ ట్రాన్స్ కో డిఈ గంగాధర్,మున్సిపల్ కమిషనర్ ప్రమీలతో కలిసి 3.50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న నిర్మాణ పనులను పరిశీలించారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు పాటిస్తూ డ్రైనేజీ తారురోడ్డు నిర్మాణ పనులు త్వరలో చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఈ రోడ్డును ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బాలుస్వామి,నవీన్ చౌదరి,ఎస్.ఆర్ షంషీర్,రఘుపతి నాయుడు,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డి శేఖర్,కత్తి లక్ష్మన్న,మల్లికార్జున నాయుడు,ఇక్బాల్,సీతక ప్రతాప్,టపాసులు బాబా,నందకుమార్,జెసిబి వేణు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో జనసేన యువనేత చంద్రశేఖర్ ఉన్నత స్థితికి ఎదగాలి

## - పుట్టినరోజు వేళ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకాంక్ష



మదనపల్లె (ప్రజా సీమ) : జనసేన యువ నాయకుడు పసుపులేటి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా నివాసంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి తినిపించి చంద్రశేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధి కోసం ముందుండి పనిచేయాలని,ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కూటమిలో యువనేతగా ఉన్న చంద్రశేఖర్ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసన్తూ,సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారని కితాబునిచ్చారు.బర్త్ డే బాయ్ పసపులేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సేవే లక్ష్యంగా,కూటమి పార్టీల బలోపేతానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కురవంక ఇన్చార్జ్ పసుపులేటి వినోద్ కుమార్,మదనపల్లె మండల బి.సి సంక్షేమ సంఘం కార్యదర్శి అమానుల్లా,పసుపులేటి రాజా,పసుపులేటి సాగర్,కిరణ్ సోను,ఖాజా నవాజ్,కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభి మానులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా ఉపాధ్యక్షురాలుగా విష్ణు శివ జ్యోతి ఏకగ్రీవ ఎన్నిక




రైల్వే కోడూరు (ప్రజా సీమ ) తిరుపతి ఏఐటిసి అనుబంధ మధ్యాహ్న భోజన కార్మిక జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో తిరుపతి ఏఐటీయూసీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఏఐటీయూసీ తిరుపతి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి, కనీస వేతనం అమలు చేయాలి, ఉద్యోగ భద్రత, జూ×, ్రాఖీ సౌకర్యాల కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.నూతన ఎన్నిక: ఈ సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి కామ్రేడ్ పైనం విష్ణు శివజ్యోతి ని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ చంద్రశేఖర్ రెడ్డి మరియు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైనం విష్ణు శివజ్యోతి మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.15,000/ – చెల్లించాలి,్రాఖీ, జూ× సౌకర్యం వెంటనే అమలు చేయాలి,పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి మెస్ చార్జీ రూ.20/– కి పెంచాలి,ప్రతి స్కూల్ నందు వంట గది నిర్మించి ఇవ్వాలి,గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలి,గతంలో ఇచ్చిన వంట పాత్రలు సరిగా లేనందున కొత్త వంట పాత్రల కొనుగోలుకు ప్రభుత్వం డబ్బును నేరుగా వంట ఏజెన్సీ అకౌంట్‌లో వేస్తే వారికి కావలసిన వంట పాత్రలను వారే కొని తెచ్చుకుంటారు,ఉద్యోగ భద్రత కల్పించాలి,నెలకు కనీసం రెండు ఎమర్జెన్సీ లీవులు ఇవ్వాలి,సెలవుల సమయంలో పూర్తి వేతనం చెల్లించాలి, డి ఈఓచే గుర్తింపు కార్డులు ఇప్పించాలి,గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలి,విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే లిరూ.10 లక్షల పరిహారంలి ఇవ్వాలి,రిటైర్ అయిన వంట కార్మికులకు లినెలకు రూ.10,000/– పెన్షన్‌లి సౌకర్యం కల్పించాలి,(్రిటైర్మెంట్ బెనిఫిట్‌గా కనీసం రూ.5 లక్షలు రూపాయలు ఇవ్వాలి. పై డిమాండ్లు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఏఐటయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులను ఏకం చేసి ఐక్యంగా భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమం

## - స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు










రాజంపేట(ప్రజా సీమ):ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హుడైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా కార్యకర్తల కృషి చేయాలని స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు పేర్కొన్నారు.బుధవారం నాడు రాజంపేట పట్టణంలోని స్థానిక ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శీ×=రి నియోజకవర్గస్థాయి కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు మాట్లాడుతూ.పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించాలని వీరభద్రుడు కోరారు. బిఎల్వోలు చేస్తున్న ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క ఓటరు మ్యాపింగ్ చేయించుకోవాలని తెలియజేశారు,అలా చేయించుకొని పక్షంలో ఓటు తొలగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాలని జూన్ 15 నుండి జూలై 14 వరకు జరిగే సర్వే కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలియజేశారు.కొత్త ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పులు,తొలగింపుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం దొంగ ఓటర్లకు ఎటువంటి అవకాశం లేకుండా చూసుకోవాలని పార్టీ శ్రేణులకు తెలియజేశారు.కొత్త ఓటర్లను చేర్చాలన్న,దొంగ ఓటర్లను మరియు డబల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలన్న,బిఎల్వో లకు సమాచారం ఇవ్వాలని, పార్టీ బిఎల్ఎ లకు దిశా నిర్దేశం చేశారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిపై అధికారుల వ్యవహార శైలి సరికాదు

## - అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా అంజనప్ప ఆరోపణ



మదనపల్లె (ప్రజా సీమ) : వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిపై అధికారుల తీరు సబబు కాదని ఆ పార్టీ అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా అంజనప్ప ఆరోపించారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత సోమవారం వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల నందు మెగా డీఎస్సీలో దళిత అభ్యర్థులకు జరిగిన అన్యాయాలు,అక్రమాలపై వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు.అందులో భాగంగా మాజీ శాసనసభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు స్వయంగా డీఎస్సీ అక్రమాలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుకి వినతి పత్రం ఇవ్వడానికి వెళుతుండగా వారిని మూడుచోట్ల బారికేడ్లు పెట్టి అడుగుఅడుగునా పోలీసులు అడ్డుకోవడం జరిగిందన్నారు.దీనికి నిరసనగా సుధాకర్ బాబు మోకాళ్ళపై కూర్చొని పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఏంటి ఈ నాటకాలని చులకనగా మాట్లాడటం బాధాకరమన్నారు.దీనిపై అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అధికారులు బాధ్యత పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని,హుందాగా ప్రవర్తించాల్సింది పోయి ఇలా హేళన చేసి మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.ఇది ఖచ్చితంగా ఎస్సీలను అవమానించడమేనన్నారు.ఇకనైనా అధికారులు తమ తీరును మార్చుకొని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన కోరారు.

# తెలుగుదేశంపార్టీ అబివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



పెనగలూరు( ప్రజా సీమ):తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి తెలిపారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఏంజెల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశాన్ని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. మండల పరిధిలోని పలు రకాల సమస్యలను మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి దృష్టికి కార్యకర్తలు, నాయకులు తీసుకు వచ్చారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఏర్పాటు, ఎన్టీఆర్ విగ్రహాము ఏర్పాటు, పలు రకాల విషయాలపై తీర్మానాలు చేశారు. బిఎల్ఏ లు బిఎల్వో లతో సమన్వయం చేసుకుని దొంగ ఓట్లు తొలగింపునకు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నాగినేని రామ్ ప్రసాద్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వర నాయుడు, యూనిట్ సభ్యుడు కొమ్మి నాగార్జున, పాలూరు సుధాకర్ నాయుడు, తాటిబోయిన ధనయ్య, కోలా మురళి, కాకర్ల జయరామయ్య, సాతుపల్లి నరసింహులు, పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

## -గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఆటో, లారీ అసోసియేషన్ థీమాటిక్ యోగా ప్రదర్శన












గుడివాడ, (ప్రజా సీమ) : ప్రజలకు వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని, అది యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు.అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం--2026 వేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్ ఇతివృత్తంతో భారీ సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొని ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు సౌకర్యవంతంగా యోగాసనాలు వేసేందుకు మైదానంలో పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. స్టేడియం వేదికపై నుంచి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి, శ్రీనివాస్ యోగాసనాలు వేసే విధానాన్ని ప్రదర్శిస్తూ వారిచేత ఆసనాలు చేయించారు. అనంతరం యోగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న వారికి అల్పాహారం, రాగి జావా, తాగునీరు అందజేశారు. అలాగే ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం కూడా యోగాంధ్ర కార్యక్రమాన్ని అదే ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో క్యూరేటివ్ హెల్త్ కేర్, ప్రివెంటివ్ హెల్త్ కేర్ అనే రెండు విధానాలు ఉన్నాయని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడం క్యూరేటివ్ అయితే, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రివెంటివ్ హెల్త్ కేర్ అని వివరించారు.ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు యోగా అత్యుత్తమ సాధనమని ప్రభుత్వం గుర్తించి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రతిరోజూ యోగా చేసే వారు మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి అనేక నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులకు దూరంగా ఉండగలరని తెలిపారు. యోగా వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తులో వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, ఆరోగ్యంగా ఉండటం ద్వారా లక్షలాది రూపాయలను ఆదా చేసినట్టేనని కలెక్టర్ పేర్కొన్నారు. యోగాను కనీసం 10 నుంచి 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే అది అలవాటుగా మారుతుందని, అనంతరం స్వయంగా యోగా చేయాలనే ఆసక్తి పెరుగుతుందని చెప్పారు.గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిరోజూ యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకుని యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శాసనసభ్యుడు వెనిగండ్ల రాము మాట్లాడుతూ యోగా ఆరోగ్యవంతమైన జీవనానికి మార్గదర్శకమని అన్నారు. గుడివాడ ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమం నిర్వహించేందుకు అనువైన ఎన్టీఆర్ స్టేడియం ఉండటం గుడివాడకు గర్వకారణమని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి రోజు యోగాతోనే తన దినచర్యను ప్రారంభిస్తారని, ఆయన ఆరోగ్యంగా, చురుకుగా ఉండటానికి యోగానే ప్రధాన కారణమని చెప్పారు. అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాధాన్యతను చాటిచెబుతున్నారని తెలిపారు. వయస్సు పెరిగినా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యోగా క్రమం తప్పకుండా చేస్తే ఉత్సాహం, ఏకాగ్రత, పనితీరు పెరుగుతాయని పేర్కొన్నారు. కనీసం 15 రోజుల పాటు నిరంతరంగా యోగా సాధన చేస్తే అది అలవాటుగా మారుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, దాని ప్రయోజనాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటి వద్దే ప్రతిరోజూ యోగా సాధన చేసే అలవాటును పెంపొందించుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం కార్యక్రమంలో పురిటిగడ్డ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, యోగా శిక్షకులు శేష ప్రసన్న, నాగరాజు ఆధ్వర్యంలో అద్భుతమైన యోగా నృత్య ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే యోగా శిక్షకురాలు కే చందు తన ప్రత్యేక యోగా విన్యాసాలతో హాజరైన వారిని అబ్బురపరిచింది. వారిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటి మాజీ చైర్మన్ లంకా దాసరి ప్రసాద్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ వాహిని, పర్యాటకశాఖ అధికారి రామ్ లక్ష్మణరావు, సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు షేక్ షాహిద్ బాబు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, లారీ, ఆటో డ్రైవర్ల సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యోగా శిక్షకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సగ్గూరులో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, సత్కారం





ఆగిరిపల్లి, (ప్రజా సీమ) జూన్ 10: ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సగ్గూరు గ్రామంలో 2025--26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగదు బహుమతులు, మెమెంటోలు, పెద్ద బాలశిక్ష పుస్తకాలను అందజేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు యు. ప్రభాకరరావు, గంగమ్మ దంపతులు తెలిపారు. ఈ విషయాన్ని కృష్ణాజిల్లా ఎంఈఎఫ్ గౌరవ అధ్యక్షులు రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కార్యక్రమానికి ఆగిరిపల్లి ఎంఈఓ-1 శిలారపు ఏబేలు, సైకాలజీ కెరీర్ గైడెన్స్ ఇన్‌చార్జి యు. టైటస్ పాల్, మాజీ ఎంఈఓ గంట సత్యనారాయణ, ఇందిరాదేవి దంపతులు, లెక్చరర్ ఉప్పులూరి సాల్మన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కేవీ నారాయణరావు, కుమార్ విద్యాసంస్థల డైరెక్టర్ అప్పికట్ల కుమార్, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు చౌటపల్లి సురేష్, ఎంఎస్ఎన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత లక్ష్యాల సాధనపై స్ఫూర్తిదాయక సందేశాలు అందించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో ఇసుకపల్లి సిరివల్లి (555 మార్కులు), కందుల హర్ష (474), గొడవర్తి అలేఖ్య (427), పోతార్లంక ఠాగూర్ (337), మట్ట అనిత (314)లకు నగదు బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్‌లో 968 మార్కులు సాధించిన గొడవర్తి నందినికి ప్రథమ బహుమతిగా రూ.1,500 నగదు ప్రదానం చేశారు. గత 27 సంవత్సరాలుగా గ్రామ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్న యు. ప్రభాకరరావు, గంగమ్మ దంపతులను ముఖ్య అతిథులు అభినందించారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయులు మల్లెల సుందర్రావు, సుగుణమ్మ దంపతులు ఒక విద్యార్థికి రూ.1,000 నగదు బహుమతి అందజేశారు. గ్రామ పెద్దలు, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నాయకులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. హోసన్నా ప్రార్థన మందిరం నిర్వాహకులు ప్రవీణ్, రాజేష్ సోదరులు ఉచితంగా లైటింగ్, విద్యుత్ సదుపాయాలు కల్పించడంతో గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజి





మచిలీ పట్నం,(ప్రజా సీమ) : జూన్ 10 ,: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల అధికారులు అత్యంత బాధ్యతా యుతంగా, క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ ఎస్ సమావేశపు మందిరంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో గుర్తించిన అన్‌మ్యాప్డ్ కేసులు, అనామలీలు, లాజికల్ డిస్క్రిపెన్సీలను అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. స్పెల్లింగ్ లోపాలు, వయస్సు వ్యత్యాసాలు, కుటుంబ సంబంధిత అంశాలపై జారీ చేసిన నోటీసులకు సంబంధించి నిర్దేశిత పత్రాలను తప్పనిసరిగా సేకరించాలన్నారు. ఓటర్ల గుర్తింపునకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన పత్రాలే చెల్లుబాటు అవుతాయని, ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డుపై మాత్రమే ఆధారపడకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా బలహీన వర్గాలు, సంచార జాతులు, యానాదులు, ఎరుకులు వంటి వర్గాలకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు ముందస్తుగా జారీ చేయించడం ద్వారా వారికి ఓటరు జాబితాలో చోటు కల్పించవచ్చని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ శాతం ఎంత ఎక్కువగా ఉంటే అంత మేరకు భవిష్యత్తులో నోటీసులు, విచారణలు, పత్రాల సేకరణ వంటి భారమైన ప్రక్రియలు తగ్గుతాయని పేర్కొన్నారు. మ్యాపింగ్ పూర్తికాకపోతే భారీ సంఖ్యలో నోటీసులు జారీ చేసి విచారణలు నిర్వహించాల్సి వస్తుందని, ఇది అధికారులపై అదనపు భారం మోపుతుందని వివరించారు. ప్రతి ఏఈఆర్వో, ఏఆర్వో నాయకత్వ లక్షణాలతో పనిచేస్తూ తమ పరిధిలోని బీఎల్‌వోలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్యాలయాల్లో కూర్చొని సమీక్షలు చేయడం మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి బీఎల్‌వో ఓటర్లతో నేరుగా అనుసంధానం పెంచుకొని గరిష్ట స్థాయిలో మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులు పూర్తిగా అధ్యయనం చేసి, చట్టబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు మచిలీపట్నం, జి బాలసుబ్రమణ్యం, ఎస్ కరుణ కుమారి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసా

పరుచూరు, జూన్ 10 : ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ఆర్థిక భరోసా ఇస్తూ... అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం పర్చూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు రూ.44,00,383 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. వైద్య చికిత్సల కోసం భారీగా ఖర్చులు భరించలేని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రియింబర్స్‌మెంట్ మరియు ఎల్‌వోసీ (రూజ) ద్వారా మొత్తం 1,970 మందికి రూ.17.50 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించబడిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం సంతోషకర విషయమని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా చర్యలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం




## తాటికల్లుతో వచ్చే లాభాలు తెలిస్తే తాగకుండా ఉండలేరు..

# కల్లు-నీరా మధ్య తేడా ఇదే

**మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు గురించి తెలియని వారుండరు. తాటికల్లుని దివ్య ఔషధంగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో దావత్ లలో ఖచ్చితంగా కల్లు ఉంటది. కోటీశ్వరుల ఇంట్లో ఫంక్షన్ అయినా కల్లు ఖచ్చితంగా ఉండితీరాల్సిందే. పిల్లలు, పెద్దలు, మహిళలు అన్ని వయస్సుల వారు కల్లుని తాగుతారు. ఇది తెలంగాణ కల్చర్ అని వాళ్లు చెబుతుంటారు. హైదరాబాద్ లో కూడా కల్లు అమ్మే దుకాణాల ఏర్పాటుకి కూడా ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే.**

**తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి గీతకార్మికులు కల్లు తీస్తారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి అసలు తాటి కల్లు తాగితే ఏం ప్రయోజనం ఉంటుందో ఇక్కడ చూడండి.**

తాటికల్లుతో ఈ ప్రయోజనాలు తాటికల్లులో విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే పూర్వీకులు తాటిచెట్టుని కల్పవృక్షంగా చెప్పేవారు. ప్రతి ఆరోగ్య సమస్యకి కల్లు ద్వారానే పరిష్కారం వెతుక్కునేవారు. తాటికల్లులో విటమిన్ B,విటమిన్ C,ఐరన్,ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తాటికల్లు శరీర వేడిని కూడా తగ్గించే గుణాన్ని కలిగి ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తూ దాహం తీర్చడంలో తాటికల్లు సహాయపడుతుంది. తాటికల్లుని కొంతమంది హెల్త్ టానిక్ లా వాడతారు..ఎందుకంటే ఇది శరీరానికి తేలికపాటి ఎనర్జీని ఇస్తుంది. కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అప్పుడే చెట్టు నుంచి తీసిన తాటికల్లు తాగితే అందులో ఉండే ఓ సూక్ష్మజీవి కడుపులో ఉన్న క్యాన్సర్ కారకాన్ని నాశనం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. చెట్టు నుంచి తీయగానే తాగితే ఈ ఫలితాలు అందుతాయి. డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణం అయ్యే వైరస్ కు తాటికల్లు యాంటిబయాటిక్‌గా పనిచేస్తుంది. ముఖ్యంగా నగరాలు, పట్టణాలలో నివసించేవాళ్లు ప్రతిరోజు మసాల ఆహారాలు, జంక్ ఫుడ్స్ వంటివి తీసుకుంటారు. దీంతో ఉదర సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి కల్లు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. కల్లులో ఉండే గుణాలు కడుపుని క్లీన్ చేస్తాయి. కల్లు,నీరా మధ్య తేడా ఇదే చాలామంది కల్లు,నీరా రెండూ ఒకటే అనుకుంటున్నారు. కానీ నీరా, కల్లు మధ్య చాలా తేడా ఉంటుంది. కల్లులో ఆల్కహాల్ కంటెంట్ ఉంటుంది. నీరాలో ఆల్కహాల్ కంటెంట్ ఉండదు. తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి నీరా సేకరిస్తారు. అయితే ఇలా సేకరించిన నీరాని సూర్యోదయం కంటే ముందే తాగాలి. ఎందుకంటే టెంపరేచర్ ఆరు డిగ్రీలు పెరిగితే నీరా పులిసిపోయి పులసి పోయి కల్లుగా మారుతుంది. చెట్ల నుంచి కల్లు కావాలంటే నీరాలో ఈస్ట్ అనే పదార్థం కలుపుతారు. ఆల్కహాల్ కంటెంట్ ఉండటం వల్ల కల్లు తాగడం వల్ల నిషా వస్తుంది. కానీ నీరా మాత్రం కొబ్బరి నీళ్ళలా తియ్యగా ఉంటుంది. అందుకే ఉదయాన్నే నీరాని చెట్టు నుంచి తీసుకొని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతుంటారు.

# ఘాటైన మటన్ దాల్ ఘోస్ట్..

**ఆరోగ్యంతో పాటు రుచిలో ఏమాత్రం తీసిపోని రెసిపీల్లో మటన్ దాల్ ఘోస్ట్ కూడా ఒకటి. మసాలా దినుసులు, పప్పు కలిపి దీనిని తయారు చేస్తారు. ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే దీనిని చలికాలంలో తినడం వల్ల సీజన్ వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి. అలాగే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గ వంటి సమస్యలు కూడా వెంటనే దూరమైపోతాయి. అంతటి ప్రయోజనాలతో పాటు ఎంతో రుచికరంగా ఉండే ఈ మటన్ దాల్ ఘోస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**



మటన్ దాల్ ఘోస్ట్ తయారీకి కావాల్సిన పదార్థాలు “2024 మోస్ట్ ఫేవరెట్ రెసిపి. బోన్‌లెస్ మటన్ కందిపప్పు కారం రుచికి సరిపడా ఉప్పు పసుపు పచ్చిమిర్చి నూనె ఉల్లిపాయలు అల్లం వెల్లుల్లి పేస్ట్ జీలకర్ర పొడి ధనియాల పొడి గరం మసాలా నిమ్మరసం కొత్తిమీర కరివేపాకు మటన్ దాల్ ఘోస్ట్ తయారీ విధానం ఈ మటన్ దాల్ ఘోస్ట్ తయారు చేయడం చాలా సులభం. ముందుగా ఒక కుక్కర్ తీసుకోవాలి. అందులో మనం తీసుకున్న బోన్‌లెస్ మటన్, పప్పు, కొద్దిగా నూనె, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని 10 నుంచి 12 విజిల్స్ వచ్చే వరకు బాగా ఉడికించుకోవాలి. ఆ తరువాత ఆ మటన్, పప్పును పక్కన పెట్టేసి చల్లారేవరకు అలానే ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ తీసుకోవాలి. అందులో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసుకొని వాటి రంగు మారేంత వరకు వాటిని వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయే వరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులోనే కారం, పసుపు, ఉప్పు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, గరం మసాలా వేసుకొని.. మనం ముందుగా వేసుకున్న ఆయిల్ పైకి తేలేంత వరకు బాగా వేయించుకోవాలి. అవి బాగా వేగిన తరువాత ముందుగా మనం ఉడికించి చల్లార్చుకున్న మటన్, పప్పును అందులో వేసుకోవాలి. ఇప్పుడు ఆ పప్పు, మటన్ మొత్తం మసాలాకు సరిగ్గా పట్టే విధంగా బాగా కలుపుకోవాలి. అనంతరం ఒక పది నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. ఆయిల్ పైకి తేలాక నిమ్మరసం, కొత్తిమీర వేసుకొని చల్లుకొని కిందకు దించుకుంటే మటన్ దాల్ ఘోస్ట్ సిద్ధమైనట్లే. దీనిని వేడి వేడి అన్నం, చపాతీతో తిన్నా ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

# కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ..



**ఇడ్లీ, దోశ అనగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చేది కొబ్బరి చట్నీ. దక్షిణ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా, ఇడ్లీ, దోశలను తినేటప్పుడు ప్రతి ఒక్కరూ ఈ కొబ్బరి చట్నీని తింటూ ఉంటారు. అలాగే దీనిని చేసుకోవడం కూడా చాలా సులభం కాబట్టి ప్రతి ఒక్కరూ దీనిని చేసుకోవడానికి ఇష్టపడుతుంటారు. కొబ్బరి చట్నీ చేసే విధానం ఒక్కో ప్రాంతానికి ఒక్కోలా ఉంటుంది. ఉత్తర భారతదేశంలో, కొబ్బరి చట్నీ సాధారణంగా పెరుగుతో చేస్తారు. అదేవిధంగా, చట్నీ గ్రౌండింగ్ పద్ధతి ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటుంది. ముఖ్యంగా కేరళలో ఈ కొబ్బరి చట్నీని చాలా సరికొత్తగా అత్యంత రుచికరంగా చేస్తుంటారు. అయితే కేరళ స్టైల్‌లో ఈ కొబ్బరి చట్నీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు - కొబ్బరి నూనె - 2 స్పూన్లు - ఉల్లిపాయలు - అరకప్పు - వెల్లుల్లి - 5 - కొన్ని లవంగాలు - కారం - కొబ్బరి తురుము - 1 కప్పు - అల్లం - రుచికి సరిపడా ఉప్పు మసాలా కోసం - కొబ్బరినూనె - 1 చెంచా - ఆవాలు - 1 చెంచా - ఉలుందం పప్పు - 1 చెంచా - ఒకటి తరిగిన ఉల్లిపాయలు - గుప్పెడు కరివేపాకులు - 2 మిరపకాయలు - కావాల్సినంత నీరు కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ తయారీ విధానం కేరళ స్టైల్‌లో కొబ్బరి చట్నీ చేసుకోవడానికి ముందుగా ఒక బాణలిలో కొబ్బరి నూనె పోసి వేడి చేయాలి. ఆ తరువాత పాన్‌లో స్ప్రింగ్ ఆనియన్స్ మరియు వెల్లుల్లి రెబ్బలు వేసి మీడియం మంట మీద 1 నిమిషం పాటు వేయించాలి. తర్వాత అదే పాన్‌లో బెల్ పెప్పర్ వేసి కొన్ని సెకన్ల పాటు వేయించాలి. దానిని ఒక గిన్నెలోకి తీసుకొని చల్లార్చుకోవాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్‌లో కొబ్బరి, అల్లం, ఉప్పు వేసి.. వేయించిన ఉల్లిపాయలు, వెల్లుల్లి, మిరపకాయలు వేయాలి. కొద్దిగా నీరు పోసి ఈ మిశ్రమాన్ని చట్నీకి మెత్తగా రుబ్బుకోని ఒక కప్పులోకి తీసుకోవాలి ఇప్పుడు ఒక చిన్న బాణలిలో కొబ్బరి నూనెను వేడి చేయాలి. నూనె వేడి కాగానే ఆవాలు వేసి చిటపటలాడాలి. తర్వాత ఉరద్ పప్పు వేసి బంగారు గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని సెకన్ల పాటు వేయించాలి. ఇప్పుడు తరిగిన ఉల్లిపాయ వేసుకోవాలి. చివరగా కరివేపాకు మరియు ఎండు మిరపకాయలు వేసి మరికొన్ని సెకన్ల పాటు వేయించాలి. ఈ మిశ్రమాన్ని చట్నీ మీద పోసి బాగా కలపాలి. అంతే కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ సిద్ధమైనట్లే.

## బరువు తగ్గాలంటే ఉదయాన్నే

# చియా సీడ్స్ బ్రేక్‌ఫాస్ట్ తినాలి..



**బరువు అనేది ఈ మధ్య కాలంలో అత్యంత ప్రమాదకరమైన, అత్యంత చింతించాల్సిన సమస్యగా మారిపోయింది. చాలా మంది బరువు తగ్గేందుకు నానా రకాలుగా కష్టపడుతున్నారు. కొందరు డైట్స్ చేస్తుంటే మరికొందరు జిమ్‌లకు వెళ్లి కండలు కరిగిస్తున్నారు. అయినప్పటికీ వారు అనుకున్న విధాలుగా ఫలితాలు రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. అలాంటి వ్యక్తులు చియా సీడ్స్‌తో చేసే ఈ రెసిపీని తింటే కచ్చితంగా మంచి ఫలితాలను పొందుతారు. అలాగే ఎంత తిన్నా కూడా బరువు పెరగరు. ఇందులో పోషకాలు శరీర ఆకృతిని నిర్మించడంలో కూడా సహాయపడతాయి. ఇంతకీ ఈ చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు పావు కప్పు చియా విత్తనాలు ఒక కప్పు బాదం పాలు అర టీస్పూన్ వెనిలా ఒక టేబుల్ స్పూన్ తేనె స్ట్రాబెరిలు లేదా ఏదైనా పండుకు సంబంధించిన పొడవాటి ముక్కలు చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ చేసుకునే విధానం ఈ చియా విత్తనాలతో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేసుకోవడానికి ముందుగా ఒక గిన్నె తీసుకోవాలి. అందులో చియా విత్తనాలు, బాదం పాలు, వెనీలా క్రీమ్, తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఆ ద్రావణంలో చియా విత్తనాలు బాగా కలిసిపోయే విధంగా కలుపుతూనే ఉండాలి. అలా మొత్తం కలిసిపోయాక ఆ మిశ్రమాన్ని అయిదు నుంచి పది నిమిషాల పాటు కదిలించకుండా అలానే వదిలేయాలి. పది నిమిషాలు పూర్తయిన తరువాత.. ఆ మిశ్రమాన్ని మరోసారి కలుపుకొని దానిని రెండు నుంచి మూడు గంటల సేపు ఫ్రిడ్జ్‌లో పెట్టుకోవాలి. ఆ తరువాత దానిని తీసుకొని అందులో కొన్ని బాదం పాలు వేసుకొని, పలుచగా చేసుకోవాలి. పై నుంచి స్ట్రాబెరీ ముక్కలు లేదా ఏదైనా పండుకు సంబంధించిన పొడవాటి ముక్కలను వేసుకోవాలి. అంతే ఎంతో రుచికరమైన బరువు తగ్గేందుకు వీలుగా ఉండే చియా సీడ్స్ బ్రేక్‌ఫాస్ట్ సిద్ధమైనట్లే. దీనిని తినడం వల్ల కడుపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. దీని కారణంగా త్వరగా ఆకలి వెయ్యదు. ఫలితంగా సులభంగానే ఏమీ చేయకుండా బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుంది.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# సినిమా న్యూస్



## అందాల 'జాన్వీ'.. తెలుగులో సరైన ఛాన్స్ పడితే..



స్టార్ హీరోల సరసన నటించే ఛాన్స్ కోసం ఎంతో మంది హీరోయిన్లు ఎదురుచూస్తుంటారు. కానీ బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కు మాత్రం టాలీవుడ్ లో తొలి రెండు ఛాన్సులు ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోల పక్కన దక్కాయి. కెరీర్ పరంగా చూస్తే ఇది మంచి స్టార్టింగే. కానీ నటిగా తన టాలెంట్ ప్రూవ్ చేసుకునే విషయంలో మాత్రం ఆమె ఇంకా వెయిటింగ్ స్టేజ్ లో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దివంగత అతిలోకసుందరి శ్రీదేవి కుమార్తెగా బాలీవుడ్ లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ట్రై చేస్తున్నారు. హిందీలో విభిన్నమైన కథలు, ఎమోషన్స్ కు ఇంపార్టెన్స్ ఉన్న రోల్స్ చేస్తూ నటిగా తన యాక్టింగ్ తో మంచి మార్కులు సంపాదించారు. అదే సమయంలో తెలుగు ప్రేక్షకుల ముందుకు కూడా వరుస క్రేజీ ప్రాజెక్టులతో వచ్చారు. ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన దేవరతో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రంలో ఆమె తంగం పాత్రలో కనిపించారు. అయితే ఆ రోల్ లో కథలో ఆశించిన స్థాయిలో ఇంపార్టెన్స్ లేకపోవడంతో, జాన్వీ యాక్టింగ్ ను కంప్లీట్ రేంజ్ లో చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కలేదు. ఆ తర్వాత రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన పెద్దిలో ఆమె అచ్చియమ్మ రోల్ చేశారు. ఆ సినిమాపై కూడా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. కానీ విడుదల తర్వాత మరోసారి జాన్వీ పాత్ర గురించే చర్చ మొదలైంది. యాక్టింగ్ కు పెద్ద స్కోప్ లేకుండా, గ్లామర్ కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇచ్చారనే విమర్శలు సోషల్ మీడియాలో కనిపించాయి. దీంతో జాన్వీ రోల్స్ సెలక్షన్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు స్టార్ హీరోల సినిమాల్లో భాగమవ్వడం కూడా పెద్ద విజయమేనని చెబుతుంటే, మరికొందరు మాత్రం ఆమె తన యాక్టింగ్ ను చూపించే పాత్రలను ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నారు. వరుసగా రెండు తెలుగు చిత్రాల్లోనూ పూర్తి స్థాయి పాత్రలు దక్కకపోవడం అభిమానులను కొంత నిరాశకు గురి చేసింది. అయితే దీనిని పూర్తిగా జాన్వీ నిర్ణయాల వల్లే జరిగిందని అనుకోకూడదని పలువురు ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే హిందీలో ఆమె ఇప్పటికే పలు విభిన్న పాత్రలు చేసి తన స్టామినా ప్రూవ్ చేసుకున్నారు. రోల్ కోసం కష్టపడే యాక్ట్రెస్ గా అనే పేరు కూడా సంపాదించారు. అయితే ఇప్పుడు పెద్ది తర్వాత జాన్వీ ఇక తెలుగు సినిమాలకు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. కానీ అది నిజమని ఇప్పుడు తేల్చేయలేం.

## పూల లెహంగాలో ఆకట్టుకుంటున్న సుప్రీత.. లేటెస్ట్ లుక్ వైరల్!



సాధారణంగా సోషల్ మీడియాలో సెలబ్రిటీలకు ఊహించని పాపులారిటీ ఉంటుంది. ఆ పాపులారిటీని ఉపయోగించుకొని సెలబ్రిటీలు అభిమానులకు దగ్గర అవ్వడమే కాకుండా తమ వారసులను, కుటుంబ సభ్యులను కూడా ఆడియన్స్ కు దగ్గర చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టకముందే తల్లితో సమానంగా ఆదరణ అందుకుంటూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది సుప్రీత. సీనియర్ నటీమణి సురేఖ వాణి కూతురిగా సోషల్ మీడియా యూజర్స్ కి పరిచయమైన ఈ చిన్నది అక్కడ తన తల్లితో కలిసి ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ మరింత వైరల్ అయింది. ముఖ్యంగా కరోనా సమయంలో తల్లితో గడిపిన ప్రతి సందర్భాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఊహించని ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకుంది. అలాంటి ఈమె ఈ మధ్యకాలంలో లంగా వోణీ, చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తోంది. ఒకవైపు సాంప్రదాయంగా కనిపిస్తూనే.. మరొకవైపు తన గ్లామర్ అందాలతో కుర్ర కారుకు కునుకు లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. ఈమె ధరించిన లేటెస్ట్ లెహంగా విషయానికి వస్తే.. ఆరంబ్ బ్రైడల్ స్టూడియో డిజైన్ చేసిన ప్రింటెడ్ లంగాకు దీనికి కాంబినేషన్లో హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ ఆలివ్ గ్రీన్ బ్లౌజ్ ధరించి ఆకట్టుకుంది. అలాగే ఆలివ్ గ్రీన్ కలర్ చున్నీతో తన మేకోవర్ ను ఫుల్ ఫీల్ చేసుకుంది. ఇక జుట్టును పోనీటైల్ చేసిన ఈమె.. సిల్వర్ కలర్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది. మొత్తానికైతే లెహంగా అందాలతో చూడచక్కని బొమ్మలా అందరి దృష్టిని ఆకర్షించింది సుప్రీత . ఇక సుప్రీత లేటెస్ట్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. నిత్యం చిట్టి పొట్టి బట్టలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఈ మధ్యకాలంలో ఎక్కువగా ట్రెడిషనల్ గా తయారవుతూ అందరి దృష్టిని ఆకట్టుకోవడంతో అమ్మడిలో మార్పు వచ్చింది అంటూ నెటిజన్స్ సరదాగా కామెంట్లు చేస్తున్నారు హీరోయిన్ గా తొలి అడుగు.. ఇక సుప్రీత సినిమాల విషయానికి వస్తే.. బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్, సీరియల్ నటుడు అమర్దీప్ చౌదరితో కలిసి చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే సినిమా ద్వారా హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయం కాబోతోంది. మల్యాద్రి రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎ3 మీడియా పతాకం పై మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని నిర్మించక ముందు ఈయన వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన శబరి సినిమాను నిర్మించారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ద్వారా సుప్రీతా హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నప్పటికీ ముందుగానే నటిగా ఈమె ఇండస్ట్రీకి పరిచయమైంది. మంచు లక్ష్మీ ప్రధాన పాత్రలో వచ్చిన లేచింది మహిళా లోకం సినిమాలో కీలకపాత్ర పోషించింది సుప్రీత. అలా ఈ సినిమాతో నటిగా అరంగేట్రం చేసింది. కార్తీక్ – అర్జున్ దర్శకత్వంలో కామెడీ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమాలో సుప్రీతా కీలకపాత్ర పోషించింది. ప్రస్తుతం పలు టీవీ షో లలో హోస్ట్ గా వ్యవహరిస్తూ దూసుకుపోతోంది.

## సాయిపల్లవి సలహాతో గండం నుంచి గట్టెక్కిన అనుపమ!



దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనదైన నటనతో.. చురుకైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్న నటి అనుపమ పరమేశ్వరన్ తన జీవితంలోని ఓ చీకటి అధ్యాయాన్ని.. ఆ సమయంలో తనకు లభించిన ఒక ఆత్మీయ మద్దతును ఇటీవల రివీల్ చేసారు. 2021వ సంవత్సరం తన వ్యక్తిగత – వృత్తిపరమైన జీవితంలో అత్యంత కష్టమైన కాలమని గుర్తు చేసుకున్నారు. ఆ మానసిక ఒత్తిడి నుండి బయట పడటానికి తనలోని సరికొత్త కళాత్మక కోణాన్ని ఆవిష్కరించుకోవడానికి తోటి నటి సాయి పల్లవి ఎలా సహాయపడిందో? అనుపమ వివరించారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోవిడ్ పరిస్థితులు.. కెరీర్లో ఎదురైన కొన్ని ఒడిదుడుకులు అనుపమను తీవ్రమైన మానసిక ఆందోళనకు గురిచేసాయి. ఆ సమయంలో ఇండస్ట్రీ సహా బయట వ్యక్తులు చాలా మందితో కమ్యూనికేషన్ తెగిపోయింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సాయి పల్లవి ఆమెకు అండగా నిలిచారు. ఒక నటిగా కాకుండా మంచి స్నేహితురాలిగా అనుపమ బాధను అర్థం చేసుకుని.. ఆమె మనసును ప్రశాంత పరచడానికి నిరంతరం శ్రమించారని అనుపమ కృతజ్ఞతతో చాటుకున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఏదైనా సృజనాత్మక పనిపై దృష్టి పెట్టాలని సాయి పల్లవి ఆమెకు సలహా ఇచ్చారు. అందులో భాగంగానే అనుపమకు పెయింటింగ్ అలవాటును పరిచయం చేశారు. రంగులతో కాన్వాస్పై భావాలను పంచుకోవడం ద్వారా మనసులోని భారాన్ని దించుకోవచ్చని సాయి పల్లవి సూచించారుట. అలా మొద లైన పెయింటింగ్ ప్రయాణం, అనుపమ జీవితంలో సరికొత్త ఊరటను, ప్రశాంతతను తసుకొచ్చింది. తొలినాళ్లలో కాలక్షేపం కోసం ..మనశ్శాంతి కోసం వేసిన రంగులు, కాలక్రమేణా అనుపమలో సరికొత్త నైపుణ్యాన్ని వెలికితీశాయి. పెయింటింగ్ వేయడం వల్ల తన ఆలోచనలలో స్పష్టత వచ్చిందని.. తనపై తనకు నమ్మకం పెరిగిందన్నారు. ఆ కష్ట కాలంలో కాన్వాస్ బోర్డు, బ్రష్లు తనకు అత్యంత ఆప్తమిత్రులుగా మారాయన్నారు. తనలోని ప్రతికూల ఆలోచనలన్నింటినీ రంగుల రూపంలో సానుకూలంగా మార్చుకోగలిగానని వివరించారు. చిత్ర పరిశ్రమలో నటీనటుల మధ్య పోటీ వాతావరణం ఉంటుందనే అభిప్రాయం సమాజంలో ఉంది. కానీ ఒకే రంగంలో ఉన్న ఇద్దరు స్టార్ హీరోయిన్ల మధ్య ఇంతటి లోతైన, నిస్వార్థమైన స్నేహబంధం ఉండటం అటు అభిమానులను.. ఇటు పరిశ్రమ వర్గాలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సాయి పల్లవి చూపించిన చొరవ, మానవీయ కోణం ఆమెపై గౌరవాన్ని మరింత రెట్టింపు చేసిందని నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రశంసిస్తున్నారు. కష్టాలను అధిగమించి కెరీర్ పరంగా వైవిధ్యమైన పాత్రలతో దూసుకుపోతున్న అనుపమ ఇప్పటికీ ఖాళీ సమయాల్లో పెయింటింగ్ కొనసాగిస్తున్నారు. జీవితంలో ఎదురయ్యే మానసిక సవాళ్లను ఎదుర్కోవడానికి ఏదో ఒక కళ లేదా అభిరుచి ఎంతగానో తోడ్పడుతుందనే దానికి తన జీవితమే ఓ ఉదాహరణ అని పేర్కొన్నారు. నటనలోనే కాకుండా చిత్రలేఖనంలోనూ సృజనాత్మకతను చాటుకుంటూ తోటివారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## గ్లామర్కు కొత్త అర్థం... అమైరా బాల్కనీ ఫోటోషూట్ వైరల్!

బాలీవుడ్ నటి అమైరా దస్తూర్ తన సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. బాల్కనీలో నిలబడి ఆమె ఇచ్చిన మైండ్ బ్లోయింగ్ పోజులు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. కేవలం అందంతోనే కాకుండా, "నేను రాయలేని కవిత్వాన్ని జీవిస్తున్నాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోల్లో ఆమె ఎక్స్ప్రెసివ్ కళ్లు, నేచురల్ గ్లామర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం. ఈ హాట్ ఫోటోషూట్లో అమైరా వేసుకున్న దుస్తులు చాలా స్టైలిష్గా ఉన్నాయి. ఆమె సింపుల్గా ఉండే తెల్లటి స్లీవ్లెస్ క్రాప్డ్ బ్రాలెట్తో పాటు, హై-వేస్టెడ్ లైట్-వాష్ డెనిమ్ షార్ట్స్ ధరించింది.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma